జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 20 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 4

## బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎంపీ నామ



### వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై

# విస్తృత ప్రచారం చేయాలి



- -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- -ప్రతి తహసిల్దార్, మున్సిపల్, ఎంపిడిఓ కార్యాలయాల్లో చలివేంద్రాలు ఏర్పాటు
- -వడగాల్పుల నష్ట నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు
- -వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై టాస్క్‌ఫోర్స్ కమిటీతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

వడదెబ్బ బారిన పడకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో వడ గాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి వైద్యశాఖ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని, గత సంవత్సరం దాదాపు 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని కలెక్టర్ తెలిపారు. లేబర్ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, డిఆర్డీవో, రెవెన్యూ ఆధ్వర్యంలోఎండ తీవ్రతను ఎదుర్కొనే

మిగతా2లో..

### నియోజకవర్గ అభివృద్ధి

# నా లక్ష్యం

- -మీ ఆశీస్సులతో నియోజకవర్గాన్నీ ముందు ఉంచుతా.
- -అంతర్ రహదారుల ఏర్పాటుకు నిధులు మంజూరు.
- -బంజారాల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్.
- -వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్.



**కారేపల్లి, ఫిబ్రవరి 19, ప్రజా జ్యోతి:**

సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామంలో గల అంతర్ రహదారులకు సీసీ ఏర్పాటు తోపాటు నియోజకవర్గ అభివృద్ధి నా ఎజెండాగా అహర్నిశలు కృషి చేస్తానని వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి గ్రామంలో బుధవారం సంత్ సేవాలాల్ 286 వ జయంతి వేడుకలు నిర్వహణ కమిటీ సభ్యులు హీరోలాల్, కే లోతురాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ హాజరైనారు. ముందుగా బంజారాలు వారి సాంప్రదాయం దుస్తులతో నృత్యాలతో కారేపల్లి అంబేద్కర్ సెంటర్ నుంచి ఎమ్మెల్యేను సేవాలాల్ జయంతి జరుగు కార్య స్థలం వరకు ఘన స్వాగతంతో తీసుకొచ్చారు.

మిగతా2లో..

### ఛత్రపతి శివాజీ మహారాజ్

# జయంతి వేడుకలు

**కల్లూరు, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):**

చత్రపతి శివాజీ 395 వ జయంతి సందర్భంగా కల్లూరు పట్టణంలో సంతాన వేణుగోపాల స్వామి గుడి వద్ద నుంచి భారీ ర్యాలీగా హిందూ బంధువులంతా ఏకమై కల్లూరు పురవీధులంతా తిరుగుతూ జై శివాజీ మహారాజ్ జై శ్రీరామ్ అంటూ నినాదాలతో బైక్ ర్యాలీ దిగ్విజయంగా పూర్తి చేసినారు. నేడు

మిగతా2లో..



### వైద్య ఆరోగ్య శాఖ టాస్క్‌ఫోర్స్ బృందం

# ఆకస్మిక తనిఖీ

**కల్లూరు ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి):**

పట్టణ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,సామాజిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ %డ% హెల్త్ అడిషనల్ డైరెక్టర్ ( అడ్మిన్ ),డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, టాస్క్ ఫోర్స్ టీం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదేవిధంగా సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలు ముఖ్యంగా ప్రసవాల సేవలు ఏ విధంగా ఉన్నాయని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆసుపత్రికి సంబంధించినటువంటి అన్ని రకాల రికార్డులు

మిగతా2లో..



## వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

వల్నరబుల్ ప్రజల వివరాలు సేకరించాలని, అధికంగా ఎండలో పనిచేసే వృత్తుల వారీగా ఆ వివరాలు ఉండాలని కలెక్టర్ తెలిపారు. నిర్మాణ కార్మికులు, రోజువారీ కూలి, ఉపాధి హామీ కూలీలు, పారిశుద్ధ్య కార్మికుల వివరాలు సేకరించాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వడ దెబ్బ తగిలే హై రిస్క్ ఏరియాలు ఎక్కడ ఉన్నాయో గుర్తించాలని అన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగే వివిధ పంట కొనుగోలు నేపథ్యంలో రైతులకు, హమాలీ కూలీలకు, అక్కడి సిబ్బందికి వడదెబ్బ తగలకుండా ఏర్పాట్లు ఉండాలని, అవసరమైన టెంట్, త్రాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకేట్లు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పనులు జరిగే చోట అవసరమైన నీడ, కూలీలకు త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకేట్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. నీటి పారుదల శాఖ, పంచాయతీ, వివిధ శాఖల క్రింద జరిగే పనులు దగ్గర కార్మికులకు వడదెబ్బ తగలకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్, ప్రతి తహసిల్దార్, మున్సిపల్, ఎంపిడిఓ కార్యాలయాల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే ప్రతి బస్ స్టాప్, రైల్వే స్టేషన్ వద్ద చల్లని త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు వడ దెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలని, వీరి వద్ద, పంచాయతీ కార్యదర్శులు, వార్డ్ అధికారుల వద్ద కూడా ఓఆర్ఎస్ ప్యాకేట్లు ఉండాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. నగరంలో ముఖ్యమైన కూడలీలు, ఆటో స్టాండ్ ల వద్ద చలి వేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. నగరంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ మరమ్మతులు పూర్తిచేసి పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ఆర్టీసీ శాఖతో మాట్లాడి బస్ డ్రైవర్లు, కండక్టర్లకు వడదెబ్బకు గురికాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వడ గాల్పుల వల్ల వచ్చే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. వేసవి కాలంలో ప్రతిరోజు నీరు త్రాగడం, గొడుగు తీసుకుని బయటికి రావడం, వేడి గాల్పులు వచ్చే సమయంలో ఇంట్లో ఉండటం వంటి వివిధ అంశాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో తప్పని సరిగా ఫ్యాన్ ఉండేలా చూడాలని, విద్యుత్ సరఫరా లేని అంగన్వాడి భవనాలకు యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మండల స్థాయిలో రెవెన్యూ, పోలీస్, ఆరోగ్య శాఖ అధికారులు సమావేశాలు నిర్వహిస్తూ వడదెబ్బ నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఓఆర్ఎస్ ప్యాకేట్లు అందుబాటులో పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వడదెబ్బ తగిలిన వ్యక్తికి ఎటువంటి ప్రథమ చికిత్స అందించాలి, సమీప ఆసుపత్రికి ఎలా తరలించాలి అనేదానిపై ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిసిపి నరేష్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్, అర్డిఓలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, డిపిఓ ఆశాలత, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. నూరువుద్దీన్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. కె. వెంకట నారాయణ, విద్యా శాఖ సిఎమ్ఓ రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యేతో సహా బంజారాలు వారి సాంప్రదాయ నృత్యాలతో గ్రామములోని రహదారిలో సందడి చేశారు. సేవాలాల్ మహారాజ్ కి వివిధ రకాల పూజలు చేసి నైవేద్యాన్ని అగ్నికి హోహుతి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంతోష్ సేవాలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ దైవమే కాదు మానవాళి మనుగడకు ఆదర్శ పాడని సర్వమానవాళి అభివృద్ధికి మనువరకు కృషి చేసిన ఆదర్శ పాడని ప్రతి ఒక్కరూ సేవాలాల్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ సమాజ ఉన్నతికి సహకరించాలని ఆయన కోరారు. ఆదివాసి బంజారాల ఐక్యత కోసం పోరాటం చేసిన కొమరం భీము, సమ్మక్క సారక్కలు, సంతోష్ సేవాలాల్ నేటి యువతకు మార్గదర్శకులుగా నిలుస్తున్నారన్నారు. ఆదివాసి గిరిజనుల సహాయ సహకారాలతోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఇందిరమ్మ రాజ్యం లో సంక్షేమ పథకాలు అర్హులందరికీ లభిస్తాయన్నారు. వైరా నియోజకవర్గంలో పోడు పట్టాలిచ్చిన భూముల్లో సుమారు ఐదువేల బోర్లను వేయించడం జరిగింది అన్నారు. అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధికి వెయ్యి రోడ్లకు పైగా నిధులు మంజూరు అయ్యాయని వాటిలో కేవలం కారేపల్లి గ్రామానికి 67 రోడ్లు కేటాయించినట్లు తెలిపారు. లైవ్ రాష్ట్ర నాయకులు రాజ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ బంజారాల అభివృద్ధికి కృషిచేసిన నేతలు చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. లంబాడాల భాష గోర్ బోలె ను ప్రభుత్వాలు గుర్తించి అధికారికంగా ప్రకటించాలని కోరారు .బంజారాలకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో మహారాజ్ ఆలయ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన బంజారా వేషధారణను తెలంగాణ సాంస్కృతిక ఆస్తిగా పరిగణించి ప్రభుత్వమే అందరికీ అందుబాటులో ఉండే విధంగా వస్త్రాలను తయారు చేసి అందివ్వాలన్నారు., సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్ర పాఠ్యపుస్తకాల్లో తీసుకురావాలని ప్రజా ప్రతినిధులను కోరారు. ప్రభుత్వాలు ఇతర పండుగలకు అందించే కానుకలను సేవాలాల్ జయంతి సందర్భంగా బంజారా మహిళలకు సాంప్రదాయ



దుస్తులను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, కృష్ణ నాయక్, మాజీ ఎంపీపీ బానోత్ దేవల నాయక్, బానోతు రామ్మూర్తి నాయక్, హిరాలాల్, భీముడు, కేలోతు రాములు, అజ్మీర నరేష్ నాయక్, వాంకుడోత్ గోపాల్ నాయక్, అజ్మీర బిచ్చ నాయక్, లైవ్ నాయకులు బానోత్ బాలు నాయక్,బానోత్ దేవుసింగ్, బుక్య రామకోటి, భూక్యా శంకర్, ఇస్లావత్ రత్నా నాయక్, లకావత్ హేమల నాయక్, అజ్మీరా వీరు నాయక్, బానోత్ సుబ్బారావు, మాలోత్ శ్రీనివాసరావు, రాంబాబు, కిషన్ కేలోత్, రవి నాయక్, అజ్మీరా నాగేష్, కిషోర్, మాలోత్,దేవ్ సింగ్, గాంధీ, బానోత్ లక్ష్మణ్ నాయక్, దంజి లాల్, అజ్మీరా చందర్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, వాసం రామకృష్ణ, సూరంపల్లి రామారావు, అడ్డగోడ ఐలయ్య, మేదరి వీర ప్రతాప్ (తోని) రాజా, కడియాల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

(మొదటిపేజీ తరువాయి)

భరతమాత ముద్దుబిడ్డ భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించిన యోధులలో ఛత్రపతి శివాజీకి ఎంతో ప్రత్యేకత ఉంది.ఆయన పేరు వింటేనే హిందూ మతం ఉత్సాహంతో ఉప్పొంగిపోతుంది.

నంబూరి రామలింగేశ్వర రావు,జగదీష్,మేకల కృష్ణ,పెద్ద పుల్లారావు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ మరాఠా యోధుడగా ముద్దుగా పిలుచుకుంటారని, 1630లో ఫిబ్రవరి 19వ తేదీన మహారాష్ట్ర పూణే జిల్లాలో ఉన్న జనార్‌లోని శివనీర్ కోటలో జిజియాబాయ్,షహాజీ దంపతులకు శివాజీ జన్మించారు. శివాజీ పుట్టకముందే పుట్టిన వారంతా చనిపోవడంతో,ఆమె శివపార్వతులను పూజించగా శివాజీ క్షేమంగా ఉన్నాడు.దీంతో ఆయనకు శివాజీ అనే పేరు పెట్టారని,గెరిల్లా యుద్ధ రూపకర్త అని,శివాజీ యుద్ధ తంత్రాలు శత్రువులకు అస్సలు అంతుబట్టని విధంగా ఉండేవని,తిరుగులేని యుద్ధ వ్యూహాలను అనుసరించడమే శివాజీ అసమాన ప్రతిభకు నిదర్శనమని అన్నారు.పటిష్టమైన సైన్యంతో పాటు నిఘా వ్యవస్థను కూడా కలిగి ఉండటమే కాకుండా, ఆధునిక యుద్ధ తంత్రాలను ఉపయోగించడంలో శివాజీని మించిన వారు ఎవరూ లేరని తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి జగదీష్, అధ్యక్షులు బొడ్డు కృష్ణ,మేకల కృష్ణ ,చత్రపతి శివాజీ యువసేన సౌమిత్రి రఘునందన చార్యులు, బుర్రి వెంకట రామారావు,సంతాన వేణుగోపాల స్వామి దేవాలయం మాజీ చైర్మన్ గుర్రం శ్రీనివాసరావు, మేకల కృష్ణ,కల్లూరు హిందూ బంధువులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎంపీ నామ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన బుధవారం తెలంగాణ భవన్, హైదరాబాద్ లో జరిగింది. ఈ బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యవర్గం, జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రస్తుత మరియు మాజీ ఎంపీలు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డిసిసిబి, డిసిఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇంచార్జీలు హాజరయ్యారు.

## వైద్య ఆరోగ్య శాఖ టాస్క్ ఫోర్స్ బృందం ఆకస్మిక తనిఖీ

(మొదటిపేజీ తరువాయి)

ల్యాబ్, ఫార్మసీ,వ్యాక్సిన్ నిలువలు పరిశీలించడం జరిగింది.ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతర వైద్య సేవలు అందించాలని, అందించిన సేవలు వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని వారు పేర్కొన్నారు.వైద్య సేవలు అందించే దిశగా వైద్య అధికారులకు , సిబ్బందికి సలహాలు సూచనలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా టాస్క్ ఫోర్స్ టీం లీడర్ కె శశి శ్రీ,అసోసియేట్ ప్రొఫెసర్ ట్టాస్క్ ఫోర్స్ టీమ్ మెంబర్ డా.ఎమ్ విజయ్ కుమార్,డిపిఓ దుర్గ, డిప్యూటీ డి య%శీడ% హెచ్ ఓ డా.టి సీతారామ్,కమ్యూనిటీ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా.రమేష్, పిహెచ్సి డా.నవ్యకాంత్,డా మౌనిక శృతి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు పప్పుల శీను మనవరాలు మృతి

### తిరుమలాయపాలెం జర్నలిస్టుల సంఘం ప్రగాఢ సానుభూతి



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 19, ప్రజా జ్యోతి :**
మంచికి మారుపేరు మండల జర్నలిస్టులో ఏ సమస్య వచ్చినా నేనున్నా అని స్పందించే సీనియర్ జర్నలిస్టు పప్పుల శ్రీనివాసరావు మనమరాలు భద్రాది కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తాసిల్దార్ కార్యా లయంలో జూనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న అల్లుడు మల్ల సోమయ్య కుమార్తె సంధ్య దంపతుల పెద్ద కుమార్తె అయిన మల్ల ప్రజ్ఞశాలి 8 సంవత్సరాలు అనారోగ్యంతో గురువారం నీలోఫర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు మృతురాలు అంతక్రియలు గురువారం మహ బూబాద్ జిల్లా డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామంలో జరుగుతాయి ఇట్టి సంఘటనకు తిరుమలాయపాలెం మండల విలేకరులకు మండల ప్రజలకు ప్రగాఢ సానుభూతితో హృదయ ఉదారక వేదనతో తెలియజేయడమైనది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**పెనుబల్లి, ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి:**
పెనుబల్లి మండలం వంగాముత్యాలబంజర్ గ్రామపంచాయతీ పరిధిలోని సోమ్లు నాయక్ తండ కు చెందిన బి.దివ్య (తండ్రి లక్మన్) కు బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ నాయకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు చీకటి రామారావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, మేకతోటి కాంతయ్య, వంగా వెంకటేశ్వరరావు, వంగా నిరంజన్ గౌడ్, భూక్య ప్రసాద్, తేజావత్తు బాజీ నాయక్, భూక్యా పుల్లయ్య, భూక్య హాము, భూక్యరాంజా, గోగినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
### 1098కు వచ్చే ఫోన్ కాల్స్ పూర్తి గోప్యంగా ఉంచాలి
### మహిళా ఉద్యోగుల వేధింపుల నివారణ కోసం అంతర్గత కమిటీల ఏర్పాటు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

పిల్లల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ చివరి త్రైమాసిక పని తీరుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మండల స్థాయిలో తప్పనిసరిగా చైల్డ్ ప్రొటెక్షన్ సంబంధించి సమావేశాలు జరగాలని, దీనికి సంబంధించి తహసీల్దార్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని తెలిపారు. చిన్న పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, హై స్కూల్ పిల్లలకు సామాజిక మాధ్యమాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిచయం లేని వ్యక్తులతో మాట్లాడకుండా ఉండటం వంటి వివిధ అంశాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.పిల్లలపై జరిగే మానసిక, శారీరక దాడుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలపై సడెన్ గా గీతలు ఉండటం, ఎవరితో కల్వకపోవడం వంటి లక్షణాలు ఉంటే వారు దాడికి గురవడానికి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పిల్లల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించే విధంగా వాట్సాప్ ద్వారా, గ్రామాల్లో చెత్త సేకరణ సమయంలో తల్లి తండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. 1098 చైల్డ్ లైన్ నెంబర్ కు వచ్చే సమాచారం పూర్తి స్థాయిలో గోప్యంగా ఉంటుందని, చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ కు వచ్చే ఫోన్ లు వెంటనే రిసీవ్ చేసుకోవాలని, ఈ హెల్ప్ లైన్ నెంబర్ అందరికి తెలిసేలా చూడాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ సెంటర్, బస్ స్టాప్ వంటి ప్రభుత్వ భవనాలపై చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ తెలిసేలా పేయింటింగ్స్ వేయాలని అన్నారు. పిల్లలకు సంబంధించి ఎటువంటి సమస్య, దాడులు ఎదుర్కొంటున్న 1098 నెంబర్ కు ఫోన్ చేయవచ్చని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివే విద్యార్థినులు ఫిర్యాదు చేసేందుకు వీలుగా ఒక కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయాలని, ఆ బాక్స్ ను రెగ్యులర్ గా మానిటర్ చేస్తూ వచ్చే ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. మన చుట్టూ పిల్లలపై జరిగే దాడులు, ఆకృత్యాలు నిరోధించాలి అనే స్పృహ సమాజంలోని ప్రతి ఒక్కరికి రావాలని, మన చుట్టూ పిల్లలు ఎటువంటి దాడులకు గురవుతున్నట్లు అనుమానం వచ్చిన వెంటనే 1098 కు సమాచారం అందించాలని అన్నారు. అనాథలు, ఒకే పేరెంట్ ఉన్న పిల్లలు 10వ తరగతి చదివిన తర్వాత ఇంటర్, పాలిటెక్నిక్, ఐటిఐ కేంద్రాలలో విద్య కొనసాగించేలా కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. టీసీ జారీ చేసే సమయంలో ఎక్కడ చదివేందుకు జాయిన్ అవుతున్నారో పరిశీలించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలో ఎక్కడైనా మద్యం షాప్ ఉంటే నివేదిక అందించాలని, సంబంధిత షాప్ తరలించకపోతే లైసెన్స్ రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం, ప్రైవేటు వర్క్ స్పేస్ లో మహిళా ఉద్యోగుల వేధింపులు నివారణ కోసం అంతర్గత కమిటీలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిసిపి నరేష్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, డి.ఎస్.సి.డి.ఓ. కస్తాల సత్యనారాయణ, ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్, అర్డిఓలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. నూరొద్దీన్, విద్యా శాఖ సీఎంఓ రాజశేఖర్, డిఎంసిడిహెచ్ ఇడబ్ల్యు ఎస్డీ. సమ్రిన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అనంతరామయ్యకు కాంగ్రెస్ నాయకులు నివాళులు..



**తల్లాడ, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి న్యూస్):**

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు తండ్రి ఏనుకూరు మండలంలోని జన్నారం గ్రామానికి చెందిన గుత్తా అనంతరామయ్య ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తల్లాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, అన్నారుగూడెం మాజీ విడిసి చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, యల్లంకి వెంకటేశ్వరరావు, తవిడిశెట్టి యుగంధర్, గుమ్మ వలరాజు, గోపాలపేట నాయకులు చిన్న తిరుమలయ్య, ఉన్నారు.

## యాసా ఆద్వర్యంలో..ఘనంగా ఎంపీ త్రిబుల్ ఆర్ జన్మదిన వేడుకలు



**కల్లూరు ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి):**

పట్టణ కేంద్రంలో మెయిన్ రోడ్డు అంబేద్కర్ విగ్రహం కాంగ్రెస్ యువ నాయకులు యాసా శ్రీకాంత్ ఆద్వర్యంలో ఘనంగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజాదేవి చే కేక్ కట్ చేయించి ఎంపీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కల్లూరు పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు ఏఎంసీ డైరెక్టర్ పుల్లారావు,నోటి కృష్ణారెడ్డి,మట్టా రామకృష్ణ దారా రంగ,ఉబ్బన రాంబాబు,రాజబోయిన శీను, తమ్మిశెట్టి దుర్గారావు,పొన్నూరు వెంకటేశ్వరరావు,బానోత్ పంతులు, రాములు,బుర్రి వీరయ్య,ఆర్ఎంపి కిషోర్,ధారావత్ బాల,బొల్లె పోగు రవి,వల్లపు ఉపేంద్ర,ఓర్పు గోపి, తదితరులు పాల్గొన్నారు.

# గంగాధరని నాగేశ్వరరావు ఆశయలను సాధిస్తాం.

### భూక్య వీరభద్రం.

**కారేపల్లి, ఫిబ్రవరి 19, ప్రజా జ్యోతి:**


భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ (సిపిఎం) అభివృద్ధికై జీవితాంతం సమరశీల కార్యకర్తగా పనిచేసి ఎర్రజెండాను కడవరకు మోసిన గంగాధరిని నాగేశ్వరరావు ఆశయ సాధనకై ఉద్యమిస్తామని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం అన్నారు. బుధవారం విశ్వనాథపల్లిలో జరిగిన గంగాధరం దశదినకర్మలో ఆయన పాల్గొని పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వనాథపల్లి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ముందుండి పోరాడటమే కాకుండా, అరాచక శక్తుల నుంచి పార్టీని కాపాడడంలో ముందున్నాడని, నిర్బంధాలు కేసులు ఎన్ని ఎదురైనా వెరవకుండా పార్టీ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన గంగాధరని కుటుంబమని ఆయన తెలిపారు. ఏ ఆశయ సాధన కోసం అయితే గంగాధర్ ని నాగేశ్వరరావు పోరాడి పనిచేశారో ఆ ఆశయ సాధనకై కార్యకర్తలు అంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే. నరేంద్ర, డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, పార్టీ మండల కమిటీ సభ్యులు రేగళ్ల మంగయ్య ,వల్లభనేని మురళి, శాఖ కార్యదర్శి ఎస్ కే సైదులు, సీనియర్ నాయకులు ఇమ్మడి నరసయ్య, మేస్త్రి సైదులు, వడ్డే రవి, వారి కుమారులు గంగాధరిని రవి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.




## పురోహితులకు పంచాంగాల బహూకరణ.

**కారేపల్లి, ఫిబ్రవరి 19, ప్రజా జ్యోతి:**

కారేపల్లి,కామేపల్లి,గార్ల, రఘునాధపాలెం మండలాల అర్చక పురోహితులకు రాబోవు శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగాలను సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి బహుకరించారు. బుధవారం కారేపల్లి శివాలయంలో జరిగిన కార్యక్రమంలో విజయ విఘ్నేశ్వర అర్చక పురోహిత సంఘం అధ్యక్షులు కొత్తలంక కైలాసశర్మకు సురేందర్ రెడ్డి ఈ పంచాంగాలను అందజేశారు. గత ఎనిమిది సంవత్సరాలుగా అర్చక పురోహితులకు పంచాంగాలు బహుకరిస్తున్న సురేందర్ రెడ్డిని ఈ సందర్భంగా పురోహితులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పురో హితుల సంఘం ఉపాధ్యక్షులు వెలవలపల్లి వెంకటసురేష్ శర్మ,కార్యదర్శి గణపతిబోట్ల లక్ష్మీనారాయణశర్మ,పురోహితులు గోదావరి భువనేశ్వరి ఈశ్వర శాస్త్రి,కొండపల్లి శ్రీనివాస్ శర్మ, సాయిరామశర్మ పాల్గొన్నారు.



# పూల రవీందర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి..



**తల్లాడ, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి న్యూస్):**

ఉపాధ్యాయ అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం జాక్టో బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ ని గెలిపించండి ఎస్ టి యు స్టేట్ రాష్ట్ర అధ్యక్షులు పర్వత రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం తల్లాడలో ఆయన మాట్లాడుతూ శాసనమండలిలో ఉపాధ్యాయుల, అధ్యాపకుల సమస్యలపై ప్రాతినిధ్యం జరగడంలేదని, ఫలితంగా అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 27న జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ ఎమ్మెల్సీ అభ్యర్థి ఉపాధ్యాయ అధ్యాపక మిత్రులందరికీ ప్రాధాన్యత ఓటు పూల రవీందర్ కి వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ కరామత్ అలీ, చిరంజీవులు, ఉషశ్రీ, వెంకయ్య పాల్గొన్నారు.

## తిరుమలయపాలెం మండలంలో యూరియా కొరత

### ఏసంగి పంటల సీజన్లో యూరియా కొరతతో దిక్కుతోచని స్థితిలో రైతులు



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి :**
తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా యూరియా కొరతతో దిక్కుతోచని స్థితిలో రైతులు... తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సమితికి యూరియా కోసం పోటెత్తిన రైతులు. రైతులు మీడియాతో మాట్లాడుతూ ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లా, అందులోనూ వ్యవసాయ శాఖ మంత్రి ఉన్న జిల్లాకు యూరియా కరువు రావడం రైతుల మీద చిన్నచూపు మాత్రమే అని ఏసంగి పొలాలకు , మిర్చి తోటలో చివరి దశలో, మొక్కజొన్న పంటలకు, కూరగాయల పంటలకు ఈ దశలో యూరియా ఎంతగానో అవసరమని యూరియా లేక పంటలు అధికంగా నష్టపోతాయని ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు యూరియాని అందించి రైతుల సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## పొదిల పార్వతి కుటుంబానికి పొంగులేటి ప్రసాద్ రెడ్డి సంతాపం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి పొదిల పాపారావు భార్య పొదిల పార్వతి ఈ నెల 18న అకాల మరణం చెందగా కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి బుధవారం పరామర్శించారు. చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు. ప్రసాద్ రెడ్డిని చూసి పొదిల పాపారావు కన్నీరు పెట్టుకోగా దగ్గరకు తీసుకుని ఓదార్చారు.కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ హెూమ్స్ శ్రీనివాస్ రెడ్డి, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, షేక్ ఇమామ్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మందడపు నాగేశ్వరరావు, తాళ్లూరి రాము, విప్లవ్ , ప్రసాద్ , ఉపేందర్, సమీరా తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెస్సీ విద్యార్థికి స్ఫూర్తి ఫౌండేషన్ ఆర్థిక సాయం



**కల్లూరు ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి):**
కల్లూరు అంబేద్కర్ నగర్ కు చెందిన శెట్టి సంధ్య ఎం ఎస్ సి పాండిచేరి సెంట్రల్ యూనివర్సిటీ నందు మొదటి సంవత్సరం విద్యను అభ్యసిస్తు నిరుపేద కుటుంబం కావడంతో ఫీజు కట్టలేని పరిస్థితుల్లో తండ్రి దేవదాసు మిషన్ భగీరథ లో (ఒప్పంద ఉద్యోగి) తల్లి బాయమ్మ ఆశా వర్కర్.స్థానిక అంబెడ్కర్ నగర్ లో అద్దె ఇంటిలో నివాసం వుంటున్నారు.సంధ్య ఒకటవ తరగతి నుండి నుండి ఎమ్మెస్సీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యశించారు.ఉన్నత చదువులకు ఆర్థిక ఇబ్బందులు ఎందుర్కొంటున్న పరస్థితిలో వారు స్ఫూర్టీ పౌండేషన్ ప్రతినిధి వరక. రామారావుని సంప్రదించగా వారు విషయాన్నీ స్ఫూర్తీ పౌండేషన్ ధాతల ద్రుష్టికి తెలపగా విద్యార్థి ఆర్థిక పరిస్థితి,సంధ్యకు చదువుపై వున్న మక్కువ ప్రతిభని పరిశీలించి సంధ్య రెండు సంవత్సరాలకు అయ్యే ఫీజు మొత్తం స్ఫూర్తీ పౌండేషన్ దాతలు చెల్లిస్తామని తెలిపి అందులో భాగంగా మొదటి సంవత్సరం ఫీజు రూ.90 వేల రూపాయలు చెక్ ను విద్యార్థి తల్లిదండ్రులకు అందించడం జరిగినది.విద్యార్థిని తల్లిదండ్రులు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశా రు.

## కాకరవాయి గ్రామకంఠం భూములను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 19, ప్రజా జ్యోతి :**
గ్రామకంఠం భూములను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కాకరవాయి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కాకరవాయి గ్రామ పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కాకరవాయి గ్రామ కార్యదర్శి కొత్తపల్లి శివ మాట్లాడుతూ కాకరవాయి గ్రామంలో గ్రామ కంఠం భూములను ఆక్రమించుకొని ఒకరిని చూసి ఒకరు విచ్చలవిడిగా రెచ్చిపోతూ వరద కాలువలను సైతం కబ్జాలు చేసి నిర్మాణాలు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ చర్యలు మాత్రం శూన్యం. గత సెక్రటరీ కి ఎన్నిసార్లు విన్నవించినప్పటికీ నోటీసులు ఇచ్చారు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు, కాకరవాయిలోని సూర్యాపేట బస్ స్టాప్ వద్ద, ఖమ్మం బస్ స్టాప్ వద్ద గ్రామకంఠం భూములను ఆక్రమించుకున్న కారణంగా బస్సు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని తెలిపారు, తక్షణమే విచారణ జరిపి గ్రామకంఠం భూములను ఆక్రమించుకున్న ప్రతి ఒక్కరిపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ



కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ కాకరవాయి గ్రామ కమిటీ నాయకులు బోర ఎలమంచి, నల్లగట్టు చంటి, నల్లగట్టు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభల గోడ పత్రికల ఆవిష్కరణ





**పెనుబల్లి, ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి:**
ఖమ్మంలో ఈనెల 21 న జరిగే తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ (టి.యు.సి.ఐ. అనుబంధం) రాష్ట్ర నాలుగో మహాసభను జయప్రదం చేయాలని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు కె.పుల్లారావు కోరారు. పెనుబల్లి మండల పరిధిలోని లంకాసాగర్ క్రాస్ రోడ్ లోని రైస్ మిల్లుల వద్ద మహాసభ గోడపత్రికలను కార్మికులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి. శ్రీనివాసరావు, కె.పుల్లారావు లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఐదు లక్షల మంది హమాలీ కార్మికులకు ప్రభుత్వం ఎటువంటి చట్టబద్ధమైన హక్కులను కల్పించకపోవడం దారుణమన్నారు. ఎన్నికల సందర్భంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి హమాలీలకు కార్మిక చట్టాలను అమలు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చేయి చూపిందని విమర్శించారు. హమాలీలు శ్రమ దోపిడి గురవుతున్నారని, అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక కమిటీలు వేసినా ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలీలకు పని ప్రదేశంలో భద్రత ఉండదని, వేతన ఒప్పందాలు కూడా వ్యాపారుల దయా దక్షిణ్యాల మీదే ఆధారపడి ఉంటాయన్నారు. ఈ మహాసభల ప్రచార కార్యక్రమంలో ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ సభ్యులు రామినేని సీతయ్య, వెంకటేశ్వర్లు, కత్తి రాజు, పూస వెంకటేష్, రేగుముడి శ్రీను, గొల్లమందల వెంకన్న, బాబు, ధర్మ సోత్ వెంకటి, జంగా బసవయ్య, ధర్మ సోత్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల బకాయిలను విడుదల చేయండి

### టిపిటియు రాష్ట్ర అధ్యక్షులు: మట్టపల్లి రాధాకృష్ణ

**పెనుబల్లి, ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి:**
రిటైర్డ్ అయిన ఉపాధ్యాయ ఉద్యోగుల యొక్క బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మట్టపల్లి రాధాకృష్ణ బుధవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టి.పి.టి.యు సభ్యత నమోదులో భాగంగా బుధవారం పెనుబల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగుల యొక్క 5 డిఏలు బకాయిగా ఉన్నాయని, పిఆర్సి కమిటీ రిపోర్ట్ ఇచ్చిన నేటి వరకు అమలు కాలేదని వాటిని వెంటనే అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయుల కాంట్రిబ్యూషన్ తో కార్పొరేట్ ఆస్పత్రిలో నగదుహిత వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. జీవో నెంబర్ 317 ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులందరినీ ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా వారి సొంత జిల్లాలకు పంపించాలన్నారు. ఈ సమావేశంలో



ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి గురు ప్రసాద్, గౌరవాధ్యక్షులు జి.వి.రామారావు, పుట్టా శ్రీను, రమేష్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈఓ

**పెనుబల్లి, ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి:**
పెనుబల్లి మండలం టేకులపల్లి ఆదర్శ పాఠశాలను బుధవారం జిల్లా విద్యాధికారి సోమశేఖర శర్మ ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదులను క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులను ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. పరీక్షల్లోనూ మరియు పోటీ పరీక్షల్లోనూ మానసికంగా దృఢంగా ప్రిపేర్ కావాలని ఆకాంక్షించారు. పలు సబ్జెక్టులపై విద్యార్థులకు అవగాహన కల్పించి జిల్లా స్థాయిలో పాఠశాలకు పేరు తేవాలని ఆకాంక్షించారు. మోడల్ టీచర్స్ మోడల్ విద్యార్థులు అందరికీ ఆదర్శంగా ఉండే విధంగా కార్యక్రమాలను చేయాలని ఉద్బోధించారు. గతంలో కంటే పాఠశాల ఆవరణ విద్యా ప్రమాణాలు మెరుగయ్యాయని ప్రిన్సిపల్ శ్రీ బి రూపస్ ను అభినందిస్తూ మరింత చొరవతో ఉత్తమ ఫలితాలకు కృషి చేయాలని సూచనలు సలహాలు అందించారు. ప్రత్యేక తరగతుల నిర్వహణను శ్రద్ధగా అంకితభావంతో చేయాలని ఆకాంక్షించారు. మోడల్ స్కూల్ సిబ్బంది పరిచయం చేసుకొని మోడల్ స్కూల్ ని అన్ని రంగాల్లో ముందు ఉంచాలని తెలియజేశారు.

